క్లుప్తంగా

బాండ్ల మంజూరులో జాప్యాన్ని నివారించండి

కడప ఎడ్యుకేషన్: ఉపాధ్యాయుల ఏపీజీఎల్ఐ చెల్లింపులు, బాండ్ల మంజూరులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నివారించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి కోరారు. శుక్రవారం కడపలోని ఏపీజీఎల్ఐ కార్యాలయంలో ఆశాఖ సహాయ సంచాలకులు రమేష్‌కుమార్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడెనిమిది నెలల నుంచి ఉపాధ్యాయులకు సంబంధించిన తుది చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అలాగే మరణించిన ఉపాధ్యాయుల డెత్ క్లెయిమ్ చెల్లింపులు కూడా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీంతో వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ రెడ్డి, ఏపీజీఎల్ఐ కార్యాలయ సూపరింటెండెంట్ సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: గ్రామ వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న శానిటరీ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని శానిటరీ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీల అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి. ఈశ్వరయ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయం ఉద్యోగులపై జరుగుతున్న వేధింపులను ఆపాలన్నారు. సంబంధం లేని పారిశుద్ధ్య పనులను వీరికి అప్పగించి బాధ్యులను చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరి కెసీ బాదుల్లా, లింగన్న పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: బహుజనులు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బహుజనుల విద్యావంతుల వేదిక అధ్యక్షుడు జెవి కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో బడుగు, బలహీన వర్గాల జిల్లా స్థాయి ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారం లక్ష్యంగా బహుజనులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కట్టా వేణుగోపాలకృష్ణ, ప్రొఫెసర్ కోటేశ్వరరావు, హేతువాద సంఘం నాయకులు అశోక్ కుమార్, సిఆర్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

కడప సెవెన్‌రోడ్స్ : దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు భారతరత్న అవార్డును ప్రకటించాలని దూదేకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మన్నూరు అక్బర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. రాయలసీమ కరువు ప్రాంతానికి తాగు, సాగునీరు ఇచ్చేందుకు తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా లాంటి ప్రాజెక్టులను తీసుకొచ్చిన ఘనత ఆయనదేనన్నారు.

మహిళా రెజ్లర్ల పోరాటానికి మద్దతు

కడప కల్చరల్ : దేశ రాజధానిలో నిరసన తెలియజేస్తున్న మహిళా రెజ్లర్ల పోరాటానికి ఎల్ఐసీ కడప డివిజన్ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం కన్వీనర్ అమీనా పర్వీన్, కో కన్వీనర్లు శ్రీవాణి, వసుప్రద, పద్మజాలత తమ మద్దతు తెలిపారు. మహిళా రెజ్లర్ల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడిన పార్లమెంటు సభ్యులు బ్రిజ్ భూషణ్‌పై వెంటనే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. దేశానికి ఎన్నో కీర్తి పతకాలు సాధించిపెట్టి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చి పెట్టిన మహిళా రెజ్లర్లు లైంగిక వేధింపులకు గురికావడం బాధాకరమన్నారు. నెల రోజులుగా వీరు రోడ్డెక్కి జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్నా వారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోగా పైగా వారున్న ప్రాంతానికి నీరు, కరెంటు సరఫరా నిలిపివేసి ప్రాథమిక సౌకర్యాలు కూడా నిరాకరించడం సిగ్గుచేటని విమర్శించారు. మొత్తం క్రీడా సమాజం, మహిళా సంఘాలు, పౌర సమాజం బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నా కేంద్ర ప్రభుత్వం బెల్లంకొట్టిన రాయిలా ఉండిపోవడం ఆశ్చర్యాన్ని, ఆవేదనను కలగజేస్తోందన్నారు. ఈ విషయంగా దోషిపై వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పండ్ల తోటల సాగుకు దరఖాస్తు చేసుకోవాలి

వల్లూరు : నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కలిగి పండ్ల తోటలు సాగు చేయాలని ఆసక్తి వున్న రైతులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటలను సాగు చేసుకోవడానికి అవకాశం వుందని ఎంపీడీఓ జుబేద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద రైతులకు ఉచితంగా మొక్కలు నాటడానికి గుంతలు తీయడం, మొక్కలు నాటడం, ఎరువులకు, మొదటి సంవత్సరం నీటి తడులు అందించడం వంటి పనులకు నిధులను అందిస్తారన్నారు. రైతు సాగు చేసే పండ్ల రకాన్ని బట్టి ప్రభుత్వం నిర్దేశించిన రేట్ల ప్రకారం ఎప్పటికప్పుడు రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులను జమ చేస్తారన్నారు. ఆసక్తి వున్న రైతులు ఆయా పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా గానీ, వల్లూరు మండల ఉపాధి హామీ కార్యాలయం ద్వారా గానీ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు.

విద్యుత్ సమస్యా.. కాల్ చేయండి

- కడప డివిజన్‌లో ఏడు ప్రాంతాల్లో ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్లు
- విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరసింహ ప్రసాద్



కడప కార్పొరేషన్: విద్యుత్ వినియోగదారులకు సేవలందించేందుకు కడప డివిజన్ పరిధిలో ఏడు ప్రాంతాల్లో ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. నరసింహ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే మొదట ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్‌కు తెలపాలని, అక్కడ పరిష్కారం కాకపోతే ఏఈకి, తర్వాత డీఈఈకి తెలపాలన్నారు.

ఈస్ట్ సెక్షన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలు:
కొత్త కలెక్టరేట్, ఎర్రముక్కపల్లె, పూసల వీధి, హౌసింగ్‌బోర్డు కాలనీ, మారుతీనగర్, కందిపాళెం, పటేల్‌రోడ్డు, వివేకానందనగర్, ప్రకాష్‌నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆర్ట్స్ కాలేజ్, మేరీనగర్, స్పిరిట్స్ కాలేజ్ పరిసర ప్రాంతాలు, సంధ్యా సర్కిల్, ద్వారకా నగర్, డాన్‌బోస్కో ఐటీఐ, రైతు బజార్, సున్నపురాళ్లపల్లె, జార్జిరెడ్డి, శివానందపురం, నిరంజన్ నగర్, ఫక్కీరుపల్లె, ఓంశాంతినగర్, కేశవరెడ్డి స్కూల్, జిల్లా కోర్టు, ఆర్టీసీ బస్టాండు, హరిత హోటల్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్

- ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ ఫోన్ నంబర్-9490615131
- ఈస్ట్ సెక్షన్ ఏఈ నంబర్-9440811920
- డీఈఈ నంబర్-9491052975

ఎన్‌జీవో కాలనీ సెక్షన్ పరిధిలో..
ఎన్‌జీవో కాలనీ, జయనగర్ కాలనీ, మృత్యుంజయ కుంట, సింహపురి కాలనీ, ముత్రాసుపల్లె, రెడ్డి కాలనీ, ముత్రాసుపల్లె ఎస్టీ కాలనీ, శ్రీలక్ష్మినగర్, మారుతీనగర్, ఎస్పీ బంగళా.

- ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ నంబర్- 9490615136
- ఎన్‌జీవో కాలనీ ఏఈ నంబర్-9491052940
- డీఈఈ నంబర్- 9491052975

నార్త్ సెక్షన్ పరిధిలో..
ఆకుల వీధి, మద్రాసురోడ్డు, మున్సిపల్‌స్టేడియం, శారదా నిలయం, దేవుని కడప రోడ్డు, పెద్ద బెస్త వీధి, సాధు చెంగన్న వీధి, వైపీ వీధి, కటిక వీధి, మేకల దొడ్డి, పెద్దదర్గా, అమ్మవారిశాల, క్రిష్టా సర్కిల్, గోకుల్ లాడ్జి, అన్నమాచార్య సర్కిల్, బీకేఎం వీధి, మస్తాన్ వలీ స్ట్రీట్, ఆర్‌కేఎం వీధి, గౌస్ నగర్, మాసాపేట, మాచుపల్లి బస్టాండు రోడ్డు, శంకరాపురం, భారతీబార్, నమస్తేబోర్డు, స్కౌట్‌హాల్, అంధుల పాఠశాల, మట్టిపెద్దపులి, బెల్లంబండి, రహంతుల్లా స్ట్రీట్, హబీబుల్లా స్ట్రీట్

- నార్త్‌సెక్షన్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ నంబర్-9490615137
- నార్త్ సెక్షన్ ఏఈ నంబర్-9440811921
- డీఈఈ నంబర్-9491052975

సాయిపేట సెక్షన్ పరిధిలో..
అగాడి వీధి, ఆటో నగర్, బిస్మిల్లా నగర్, చిలకలబావి, నకాష్, ఖలీల్ నగర్, పెద్దదర్గా, కుమ్మరమిట్ట, మోచంపేట, బ్రాహ్మణ వీధి, మాసీమ సర్కిల్, రెండో గాంధీ బొమ్మ, బాలికల హైస్కూల్, దిశ పోలీస్ స్టేషన్.

- సాయిపేట సెక్షన్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ నంబర్-9490615133
- సాయిపేట సెక్షన్ ఏఈ నంబర్-9490615780
- డీఈఈ నంబర్-9440811919

బాలాజీ నగర్ సెక్షన్ పరిధిలో ..
బాలాజీనగర్, ఐటీఐ సరికల్, కాగితాలపెంట, బుగ్గవంక గోడ వెంబడి ఉన్న రవీంద్రనగర్, శాస్త్రి నగర్, వికాస్‌స్కూల్, చెమ్ముమియ్యాపేట, ఎస్వీ డిగ్రీ కాలేజ్, చెంపేట ఎస్టీ కాలనీ,

- బాలాజీ నగర్ సెక్షన్ ఫ్యూజ్ ఆఫ్ కాల్‌సెంటర్ నంబర్-9491052121
- బాలాజీ నగర్ సెక్షన్ ఏఈ నంబర్- 9491052976
- డీఈఈ నంబర్-9440811919

వెస్ట్ సెక్షన్ పరిధిలో..
రవీంద్రనగర్, నబీకోట, అక్కాయపల్లె, విజయ దుర్గా కాలనీ, ఎస్‌బీఐ కాలనీ, మరియాపురం, మరాఠీ వీధి.

- వెస్ట్ సెక్షన్ ఫ్యూజ్ ఆఫ్ కాల్‌సెంటర్ నంబర్-9490615134
- వెస్ట్ సెక్షన్ ఏఈ నంబర్-9440811923
- డీఈఈ నంబర్-9440811919

సౌత్ సెక్షన్ పరిధిలో..
నాగరాజుపేట, గుంతబజార్, ఉమెన్స్ కాలేజ్, ఉర్దూ స్కూల్, రవి థియేటర్, బిగ్ సి ఎదురుగా, ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్, శ్రీహరి రావు వీధి, రాజీవ్ గాంధీ నగర్, బోరెడ్డి వీధి, కోటిరెడ్డి సర్కిల్, సంధ్యా సర్కిల్, జిల్లా పరిషత్, కోదండం లైన్, నెహ్రూ పార్కు, గంగమ్మ గుడి, సాయిబాబా గుడి, రాయలసీమ హైస్కూల్, ఆర్‌కే నగర్, చైతన్య స్కూల్, పోసిన స్ట్రీట్, రాజారెడ్డి వీధి, క్రిస్టియన్ లేన్, పోలీస్ లైన్, ఎన్టీఆర్ సర్కిల్, కో ఆపరేటివ్‌కాలనీ, సీయోనుపురం, రమేష్ హాల్ ఎదురుగా, ఎంఎం హాస్పిటల్, పోలీస్ అతిథి గృహం, సభాపతి రోడ్డు.

- సౌత్ సెక్షన్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ నంబర్ఐ9490615135
- సౌత్ సెక్షన్ ఏఈ నంబర్-9440811922
- డీఈ నంబర్-9440811919

29న వేలం పాట

పులివెందుల రూరల్ : పులివెందుల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలకు ఈనెల 29వ తేదీన బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఎస్ఈబీ సీఐ రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనే వారు ఆధార్ కార్డు, ధరావతు పైకం అదేరోజు పోలీస్‌స్టేషన్‌లో చెల్లించాలన్నారు. ఇతర వివరాలకు ఎస్ఈబీ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ

కమలాపురం : మండల జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పరామర్శించారు. జడ్పీటీసీ సోదరుడు లింగాల గంగిరెడ్డి (57) గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆయన తనయుడు సీకే దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి శుక్రవారం జడ్పీటీసీ నివాసానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండల వైఎస్సార్ సీపీ నాయకులు పరామర్శించారు.

వైభవం... శివ పార్వతుల కల్యాణం



ప్రత్యేక అలంకరణలో శివపార్వతులు

కమలాపురం : కడప-తాడిపత్రి ప్రధాన రహదారిలో మండలంలోని పందిళ్లపల్లె గ్రామ సమీపంలో వెలసిన శ్రీ క్షేత్రపాలక కాలభైరవేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పెళ్లి పీటలపై ఆశీనులు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

నేడు బహిరంగ వేలంపాట

వేంపల్లె : వేంపల్లెలో పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీలక్ష్మీవృషభాచలేశ్వరస్వామి దేవస్థాన కల్యాణ మండపంలో శనివారం ఉదయం 10 గంటలకు శ్రీవృషభాచలేశ్వర దేవస్థాన కల్యాణ మండపం లీజుకు ఇచ్చేందుకు, 11 గంటలకు తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కు పొందేందుకు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తారని ఆలయ ఈఓ శ్రీధర్, ఆలయ పాలక మండలి చైర్మన్ వెంకటేష్‌లు తెలిపారు. ఈ వేలం పాటలో హిందువులు మాత్రమే పాల్గొనాలన్నారు. మరిన్ని వివరాలకు దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నేడు చెన్నూరుకు ఎమ్మెల్యే రాక

చెన్నూరు : స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉదయం 9.30కి వలంటీర్లకు నిర్వహించే సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి రానున్నట్లు ఎంపీడీఓ గంగనపల్లె సురేష్, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సచివాలయ వలంటీర్లతోపాటు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, హాజరు కావాలన్నారు.
అలాగే స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 11 గంటలకు ఆస్పత్రి అభివృద్ధిపై జరిగే సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొంటారని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులందరూ హాజరు కావాలని సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు.

పొలతల దేవస్థానం అభివృద్ధికి కృషి

పెండ్లిమర్రి : పొలతల మల్లేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. పొలతల దేవస్థానంలో శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం-శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక నిధులతో రూ.3.64 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలతల క్షేత్రంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే క్షేత్రంలో నూతనంగా అక్కదేవతలు, పులిబండెన్న, పుట్ట అంజనేయస్వామి ఆలయ నిర్మాణాలు పూర్తైయ్యాయన్నారు. ప్రస్తుతం మల్లేశ్వరస్వామి ఆలయ ముఖద్వారం వద్ద రాజగోపుర నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. టీటీడీ వారి ఆర్థిక నిధులతో అన్నదాన బిల్డింగ్, గెస్ట్‌హౌస్, పది వసతి గదులు, డార్మెంటరి హాల్, టాయిలెట్స్ బ్లాక్ వంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేశామన్నారు. పొలతల దేస్థానంకు ఆర్థిక నిధులు అందించిన టీటీడీ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి, టీటీడీ ఈఓ ధర్మారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఈఓ మహేశ్వర్ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు నాగమల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



పొలతలలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చింతకొమ్మదిన్నె : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 17వ డివిజన్‌లోని చిన్నముసల్‌రెడ్డిపల్లె, అంగడివీధి గ్రామాల్లో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి మట్లాడారు. కులం, మతం, పార్టీ చూడకుండా అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, 17వ డివిజన్ కార్పొరేటర్ గుత్తిరెడ్డి చంద్రహాస రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు వెంకట రెడ్డి, నాగరాజు, సర్పంచులు సురేంద్రారెడ్డి, మల్లిఖార్జున యాదవ్, సింగిల్ విండో అధ్యక్షుడు రాజారెడ్డి, గజ్జల శ్రీరామిరెడ్డి, 17వ డివిజన్ ఇన్‌చార్జ్ గుత్తిరెడ్డి లక్ష్మిరెడ్డి, మట్టి శ్రీనివాసులురెడ్డి, నాయకులు చిన్నసిద్దయ్య, జగన్‌మోహన్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

– వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు



ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వర్గాన్ని పార్టీలోకి ఆహ్వానిస్తున్న సురేష్‌బాబు, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : వచ్చే ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని తిరిగి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చేందుకు తమవంతు బాధ్యతగా ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డికి సహకరించి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు తెలిపారు. శుక్రవారం పెద్దముడియం మండలంలోని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డికి చెందిన నాయకులు, కార్యకర్తలతో, అలాగే ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ ఇంటి వద్ద కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ రామసుబ్బారెడ్డి వైఎస్సార్‌సీపీలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానాన్ని కలిప్పించారన్నారు. ఆదేవిధంగా కార్యకర్తలు, నాయకులు వర్గాలను మరచి వైఎస్సార్‌సీపీ కోసం కలిసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీతో వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెద్దముడియం మండలంలో నాయకులందరూ కలిసికట్టుగా పనిచేస్తే వైఎస్సార్‌సీపీకి భారీ మెజార్టీ రావడం ఖాయం అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వర్గాన్ని సురేష్‌బాబు, ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డిలు కలిసి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న రెడ్‌క్రాస్ స్పెషల్ ఆఫీసర్ సాయిగ్రేస్ తదితరులు

కడప కల్చరల్ : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కడప జిల్లా ప్రధాన కార్యాలయం ద్వారా శుక్రవారం వడదెబ్బ గురించిన అవగాహనా పోస్టర్లను విడుదల చేశారు. కలెక్టరేట్‌లోని స్టెప్ కార్యాలయం వద్ద ఆ శాఖ సీఈఓ, రెడ్‌క్రాస్ సొసైటీ స్పెషల్ ఆఫీసర్ సి.సాయిగ్రేస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ఉష్ణోగ్రతలు మునుపెన్నడూ లేనంత ఎక్కువగా ఉన్నాయని, దీని నుంచి రక్షణ కోసం చాలా జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వాతావరణం కారణంగా జిల్లాలో వడగాలులు అధికంగా ఉన్నాయని, ఎండకు బయట తిరగడాన్ని వీలైనంత వరకు తగ్గించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా వడదెబ్బ లక్షణాలు ఎలా ఉంటాయి? దాని బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే అంశాలపై సూచనలు, సలహాలతో ఈ పోస్టర్లను రూపొందించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రద్దీగా ఉన్న చోట్ల, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో వీటిని ప్రదర్శిస్తామన్నారు. కార్యక్రమంలో స్టెప్ మేనేజర్ సుబ్బరాయుడు, రెడ్‌క్రాస్ మెడికల్ ఆఫీసర్ తేజ, జిల్లా కో ఆర్డినేటర్ సుధాకర్‌బాబు, స్పోర్ట్స్ చీఫ్ కోచ్ అమృతరాజ్, శిక్షకులు అబ్బాస్ అలీ, జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, నారాయణ, రిటైర్డ్ సూపరింటెండెంట్ వెంకటరెడ్డి, సిబ్బంది ఫాల్గుణకుమార్, శ్రీను, కుమార్ పాల్గొన్నారు.


సమ్మర్ క్యాంపును వినియోగించుకోవాలి

– గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి

వేముల : గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి తెలిపారు. వేములలోని స్థానిక గ్రంథాలయ శాఖలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలను శుక్రవారం ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేసినప్పుడే మంచి అలవాట్లు, నడవడిక, వినయ విధేయతలు అలవడుతాయన్నారు. చిన్నపిల్లలు ఈ వయస్సు నుంచే పుస్తకాలను చదవడంవల్ల గొప్ప ప్రయోజకులవుతారన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి తమవంతు సహకారం ఉంటుందన్నారు. వేములలో రూ.41 లక్షల పాడా నిధులతో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణాలను అధికారులతో మాట్లాడి పూర్తి చేసేందుకు సహకరిస్తామన్నారు. సమ్మర్ క్యాంపులో పిల్లలకు మంచి కథలు వినిపిస్తారని.. మానసిక ఉల్లాసం కోసం డ్యాన్స్, ఆటల పోటీలు, డ్రాయింగ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలలు తెరిచే వరకు గ్రంథాలయ శాఖ నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపును పిల్లలందరూ కచ్చితంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.
విద్యార్థుల చిత్రలేఖన బొమ్మలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జర్మియ, గ్రంథాలయ అధికారి గంగాధర యాదవ్, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెబ్ కౌన్సెలింగ్ విధానం వద్దని వినతి

కడప ఎడ్యుకేషన్: విద్యాశాఖలో నిర్వహిస్తున్న పదోన్నతుల ప్రక్రియను వెబ్ కౌన్సెలింగ్ ద్వారా కాకుండా మాన్యువల్‌గా నిర్వహించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌లు కోరారు. ఈ విషయమై శుక్రవారం డీఈఓ రాఘవరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెబ్ కౌన్సెలింగ్ ద్వారా పదోన్నతులు నిర్వహించడం వలన ఉపాధ్యాయులు ఏ ప్రాంతానికి వెళ్లవలసి వస్తుందోనన్న భయాందోళనలో పదోన్నతులను నిరాకరిస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా పదోన్నతులు నిర్వహిస్తామని హామీ ఇచ్చినప్పటికీ విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ విషయంలో అతి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ వెబ్ కౌన్సెలింగ్‌ను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులను మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, ట్రెజరర్ దావుద్దీన్, నాయకులు కరీముల్లా, కిరణ్‌కుమార్, శ్యాసుందర్, ప్రాకాష్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



దీఈఓకు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణతో ఉపాధి కల్పించనున్నట్లు ఫౌండేషన్ అడ్మిషన్స్ కో ఆర్డినేటర్ హరిప్రసాద్ తెలిపారు. ట్యాలీ+జీఎస్టీ , కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారన్నారు. ఇందులో అభ్యర్థులకు పదవ తరగతి, ఇంటర్మీడియేట్, డిప్లొమా, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అర్హతగా నిర్ణయించామన్నారు. 18–26 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని, శిక్షణా కాలం 45 రోజులు ఉంటుందన్నారు. శిక్షణలో ఉచిత భోజన వసతి కల్పిస్తారన్నారు. అలాగే స్పోకెన్ ఇంగ్లీషు, కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, వర్క్‌ప్లేస్ ఎథిక్స్‌లలో కూడా శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణా తర్వాత వివిధ సంస్థల్లో ఉపాధి కల్పిస్తారన్నారు. వివరాలకు 90004 87423 నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

దుస్తులు పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ షఫీ

కడప కార్పొరేషన్: కడప నగరంలోని 30వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎస్ఎండీ షఫీ ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షఫీ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, చెప్పులు, సబ్బు లు, నూనె క్రమం తప్పకుండా ఇస్తున్నామన్నారు. కార్మికులు కూడా కడపను శుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
– 31వ డివిజన్‌లో కార్పొరేటర్ అజ్మతుల్లా పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. నగరపాలక సంస్థ అందజేసిన ఈ దుస్తులు వేసుకొని కార్మికులు విధులు నిర్వహించాలని సూచించారు.


రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలి

కడప కార్పొరేషన్: చెన్నూరు మండలం చిన్నమాచుపల్లి గ్రామ పొలంలో సర్వేనంబర్ 407/2లో ఉన్న 5.09 ఎకరాల భూమి విషయంలో జేసీ, ఆర్‌డీఓలు తమకు న్యాయం చేయాలని స్థల యజమానులు చంద్ర ఓబుల్‌రెడ్డి, రాజారెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం చెన్నూరు బస్టాండు సమీపంలోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ భూమిని చంద్రబాబు రెడ్డి కొనుగోలు చేశాడని, అయితే స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ అణగాని మురళీ తన భార్య అనగాని రేవతి పేరుమీద కొనుగోలు చేసినట్లు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేశారన్నారు. జేసీ, ఆర్‌డీఓలు దీనిపై కమిటీ వేసి విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు.

సాయిపేటలో తాగునీటి సమస్య

కడప కార్పొరేషన్: కడప నగరం 36వ డివిజన్ పరిధిలోని సాయిపేటలో నాలుగు రోజులుగా తాగునీరు సరఫరా కాలేదని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుత వేసవిలో నీరు రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోందని వాపోయారు. నగరపాలక అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ ప్రాంతానికి నీటి సరఫరా చేయాలని వారు కోరారు.

రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేయడం తగదు



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి. ఈశ్వరయ్య

కడప వైఎస్ఆర్ సర్కిల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి. ఈశ్వరయ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏఐఎస్ఎఫ్ రాయలసీమ స్థాయి శిక్షణ తరగతుల్లో భాగంగా రెండవ రోజు జాతీయ విద్యా విధానం 2020 ఏఐఎస్ఎఫ్ వైఖరి అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని రంగాలతో పాటు విద్యా వ్యవస్థను తన చేతుల్లో పెట్టుకుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి పాఠ్యాంశాలను కూడా ఆర్ఎస్ఎస్ ఎజెండాను, మతతత్వ భావాలను చేర్పిందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, జిల్లా కార్యదర్శి వలరాజు తదితరులు పాల్గొన్నారు.